గుడిసెంటర్‌లో కాముడి దహనం చేస్తున్న యువకులు

కాముడి దహనం

కురవి, మార్చి 13: మండల కేంద్రంలోని గుడిసెంటర్, తెలంగాణ తల్లి సెంటర్లలో గురువారం రాత్రి యువకులు కాముడిని దహనం చేశారు. కర్నం ముత్తయ్య, హోటల్ వెంకన్న, ఇరుగు వీరభద్రం, ముత్యాల గౌతం, గర్రెపల్లి రాకేశ్, అప్పాల వెంకన్న, దడిగల సూరి, రాజేందర్, నాగరాజు, బొత్త పాల్గొన్నారు.

ఒకేసారి రెండు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు

భూక్య పవన్

కురవి, మార్చి 13: తండ్రి చిన్నతనంలోనే చనిపోయాడు. అమ్మ కూలీ పనిచేసి కొడుకును చదివించింది. అతడు కష్టపడి చదువుకున్నాడు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన రెండు ఉద్యోగాలు ఒకేసారి సాధించాడు. మండలంలోని సూదన పల్లి శివారు బీబీనాయక్ తండా జీపీ పరిధి భూక్య తండాకు చెందిన భూక్య పార్వతి, వెంకన్న(లేట్) దంపతుల కుమారుడు భూక్య పవన్ గురువారం విడుదలైన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్సెస్సీ), సీజీఎల్ ఫలితాల్లో మెరుగైన ర్యాంకు సాధించాడు. ఎస్సెస్సీలో ఎంటీఎస్ (మల్టీ టాస్కింగ్ స్టాఫ్), సీజీఎల్ టాక్స్ అసిస్టెంట్ (సీబీఐసీ సెంట్రల్ బోర్డు ఆఫ్ టాక్స్ అండ్ కస్టమ్స్) ఉద్యోగాలు వచ్చినట్లు తెలిపాడు. భూక్య పవన్ ఒకటో తరగతి నుంచి ఐదోతరగతి వరకు బీబీనాయక్ తండాలోని ప్రాథమిక పాఠశాలలో 6 నుంచి 10 తరగతి వరకు చింతపల్లి జడ్పీ హైస్కూల్, ఇంటర్మీడియట్ మహబూబాబాద్ ప్రభుత్వ కాలేజీ, డిగ్రీ మానుకోటలోని నలంద కాలేజీలో చదివాడు. పవన్ సాధించిన విజయాన్ని తండావాసులు, తల్లి ఆనందం వ్యక్తం చేశారు.

మహిళా పీఈటీలను సన్మానిస్తున్న పెటా ప్రతినిధులు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- పెటా రాష్ట్ర అధ్యక్షుడు బీ రాఘవరెడ్డి
- మహిళా పీఈటీలకు ఘన సన్మానం

నెల్లికుదురు, మార్చి 13: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి ఏ.రాందాస్, వ్యాయమ ఉపాధ్యాయ సంఘం(పెటా) రాష్ట్ర అధ్యక్షుడు బీ రాఘవరెడ్డి అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్‌లో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా వ్యాయామ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడారు. జిల్లా డీవైఎస్‌వో ఓ జ్యోతి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఏ.ప్రవీణ్, హనుమకొండ కార్యదర్శి డీ.కుమార్, భూపాలపల్లి కార్యదర్శి జీ.సురేశ్, సీహెచ్ ఐలయ్య, కొప్పుల శంకర్, డీ.విజయచంద్ర, భిక్షపతి, ప్రభాకర్, ఇమామ్, మల్లయ్య పాల్గొన్నారు.

ముల్కనూర్ పీహెచ్‌సీ తనిఖీ

తనిఖీ చేస్తున్న నాగేశ్వరరావు

గార్ల, మార్చి 13: ముల్కనూర్ పీహెచ్‌సీని ఎన్‌సీడీ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నాగేశ్వర్‌రావు గురువారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి ఎన్‌సీడీ ప్రోగ్రామ్స్ క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. వైద్య సిబ్బంది సలహాలు, సూచనలు అందించారు. డాక్టర్లు సుధీర్‌రెడ్డి, రాజ్‌కుమార్ జాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటదో.. ఊడుద్దో

- పార్టీ మారిన ఎమ్మెల్యేలకు రేపో మాపో సుప్రీం కోర్టు నోటీసులు
- వరంగల్ బహిరంగ సభను జయప్రదం చేయాలి
- మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

నెల్లికుదురు, మార్చి 13: 'ప్రజలకు సరైన పాలన అందించలేక సీఎం రేవంత్‌రెడ్డి కిందామీద పడుతాండు.. ఏదేదో మాట్లాడుతాండు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటదో.. ఊడుద్దో తెలియని గందరగోళ పరిస్థితిలో ఉంది' అని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఆరోపించారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే మహాగర్జన సభను జయప్రదం చేసేందుకు గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో ప్రజలు మోసపోయారని, ఇప్పుడు గోసపడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలకు రేపో మాపో సుప్రీంకోర్టు నోటీసులు ఇవ్వనున్నదని, వారందరూ దమ్ముంటే రాజీనామా చేసి గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. ఓట్లు ఎన్నడోస్తాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని, ఇచ్చిన హామీల్లో ఒక్కటన్న పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. తులం బంగారం, వడ్లకు బోనస్, పింఛన్లు పెంచలేదన్నారు. ఉచిత బస్సు ఉపయోగమే లేదాయే అని ఎద్దేవా చేశారు. నాడు కేసీఆర్ పాలనలో ఎస్సారెస్పీ కాల్వలో నీళ్లు ఆపండి.. మా పంటలు కొట్టుకపోతున్నాయని రైతులు అన్నారని, నేడు పంటలు ఎండిపోయి ఎస్సారెస్పీ జలాల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వ్యక్తి నోటా కేసీఆర్ పదమే వినిపిస్తోందని, మళ్లీ కేసీఆర్ సీఎం అవుతాడని అన్నారు. వరంగల్ సభకు మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలి జయప్రదం చేయాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రబెల్లి మాధవి, వెన్నాకుల శ్రీనివాస్, సొసైటీ చైర్మన్లు గుండా వెంకన్న, దేవేందర్‌రావు, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, బత్తిని అనిల్, ఆదిరెడ్డి, పులి రామచంద్రు, వీరగాని మల్లేశ్, మురళి, రవి, రాజు, కొమ్ము అనిల్, మంద అశోక్, బోజ్యా, అశ్విన్, భీముడు షరీఫ్, తండ నర్సయ్య పాల్గొన్నారు.

తొర్రూరు: అన్నదానంలో బీఆర్ఎస్ నాయకులు

పెద్దవంగర: విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

సుధాకర్‌రావు సేవలు మరువలేనివి

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు
- ఎర్రబెల్లి ఆధ్వర్యంలో అన్నదానం

తొర్రూరు, మార్చి 13: దివంగత మాజీ మంత్రి నెమరుగొమ్ముల యతిరాజారావు తనయుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు మొదటి వర్ధంతి పురస్కరించుకుని అన్నదానం కార్యక్రమాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవన్‌లో నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొని డాక్టర్ సుధాకర్‌రావు సేవలను స్మరించుకున్నారు. సుధాకర్‌రావు సేవలు మరువలేనివని, ఆయన సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సుధాకర్‌రావు జీవితం, ఆయన నడవడిక నుంచి తాము చాలా నేర్చుకున్నామని తెలిపారు. డాక్టర్ పొనగంటి సోమేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పార్టీ పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, తొర్రూరు మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, బీఆర్ఎస్ పార్టీ పెద్దవంగర మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, కేతిరెడ్డి నరసింహారెడ్డి, యాదగిరిరావు, సుధీర్, పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు రాయిశెట్టి ఉపేందర్, మండల, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, మాజీ కోఆప్షన్ సభ్యుడు అంకుష్, చెకిలేల మణిరాజు, రాయిశెట్టి వెంకన్న, పల్లె యాకన్న, రాజు, పల్లె సర్వయ్య, జనార్దన్ రాజు, వెంకటరెడ్డి లీగల్, తూర్పాటి రవి, మాడుగుల పూలమ్మ, గుగులోత్ శంకర్, నిమ్మల శేఖర్, మురళి, గుగులోత్ రమేశ్, గుంజి రవి, దరావత్ అరుణ్, ఎండీ మాలిక్, రాజు, డికొండ శ్రీనివాస్, పార్టీ పట్టణ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్రం రాజు పాల్గొన్నారు.

సమాధి వద్ద ఘన నివాళులు

పెద్దవంగర: మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని సమాధి వద్ద బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్రామంలోని ప్రజలు, పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రావుల శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ ఎం రమాదేవి శ్రీనివాస్ మాట్లాడారు. ఉమ్మడి చెన్నూరు నియోజకవర్గ ప్రజలకు డాక్టర్ సాబ్ లేని లోటు తీరనిదని అన్నారు. వైద్యరంగంలోనూ ఎన్నో విధాలా సేవలు అందించారని అన్నారు. నాయకులు శ్రీనివాస్, మల్లికార్జునచారి, ఉషయ్య, జనార్దన్, ఎల్లయ్య, చట్టు యాకన్న, నవీన్, మల్లేశ్, శ్రీకాంత్, యాకన్న పాల్గొన్నారు.

20న ధర్నా విజయవంతం చేయాలి

చిన్నగూడూరు, మార్చి 13: ఈనెల 20న కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. వెల్ఫేర్‌బోర్డు ఆన్‌లైన్ సేవలను పునరుద్ధరించి, ప్రమాద బీమా రూ.10లక్షలు, సహజ మరణానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు సమస్యలపై ఉద్యమించాలన్నారు. రహీంపాషా, శ్రీను, రాజు, వీరప్పయ్య, యాకన్న, యాకూబ్ ఉన్నారు.

భార్యను చంపిన భర్త అరెస్ట్

నిందితుడి అరెస్ట్ చూపుతున్న సీఐ రాజ్‌కుమార్, ఎస్సై నగేష్

కురవి, మార్చి 13: భార్యను హత్య చేసిన భర్తను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరిపెడ సీఐ రాజ్‌కుమార్‌గౌడ్, ఎస్సై నగేష్ గురువారం వివరాలు వెల్లడించారు. ఉప్పరిగూడెం శివారు బూరుగుచెట్టు తండా జీపీ పరిధిలోని మాంజాతండాలో మటన్ వండలేదని ఆగ్రహంతో భార్య మాలోత్ కళావతిని భర్త మాలోత్ బాలు కొట్టిచంపాడు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

హోలీని బాధ్యతతో జరుపుకోవాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 13 : జిల్లాలోని ప్రజలు హోలీ పండుగను బాధ్యతతో జరుపుకోవాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. పర్యావరణానికి హాని కలిగించని సహజసిద్ధ రంగులు ఉపయోగించాలని సూచించారు. మద్యం తాగి వాహనం నడపొద్దని, సురక్షితంగా ప్రయాణం చేయాలని చెప్పారు. అత్యవసర పరిస్థితి వస్తే 100కు డయల్ చేయాలని పేర్కొన్నారు.

పోక్సో కేసు నమోదు

డోర్నకల్, మార్చి 13: బాలికను వేధింపులకు గురిచేస్తున్న వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైంది. ఎస్సై వంశీధర్ తెలిపిన వివరాలు ప్రకారం.. సీరోలు మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి 14 ఏళ్ల మైనర్ బాలికను రెండేళ్లుగా ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేస్తున్నాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పురుగులమందు తాగి ఆత్మహత్య

మరిపెడ, మార్చి 13: కుటుంబ కలహాలతో పురుగులమందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని అనేపురం రెవెన్యూ పరిధిలోని కుడియతండాలో గురువారం జరిగింది. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇస్లావత్ శంకర్(55) ఇంటి వద్దే ఉంటూ మద్యానికి బానిసయ్యాడు. భార్య మదలించడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగులమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వస్తువుల కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 13 : దుకాణాల్లోని వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్‌కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని, షాపుల్లో బిస్కెట్లు, ఏదైనా ఇతర వస్తువులు కొనేప్పుడు ఎమ్మార్పీ, ఎక్స్పైరీ డేట్ చూసి కొనాలన్నారు. వస్తువుల విషయంలోనూ ఆరోగ్య, న్యాయ సంబంధిత అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మైస శ్రీనివాసులు, జానీ, విష్ణువర్ధన్, సత్యనారాయణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సంస్కృతం లెక్చరర్‌గా లింగానాయక్

నియామకపత్రం అందుకుంటున్న లింగానాయక్

మరిపెడ, మార్చి 13: మండలంలోని బావోజీగూడెం రెవెన్యూ పరిధి వెంకూరం తండాకు చెందిన గిరిజన యువకుడు జీ లింగానాయక్ సంస్కృతం సబ్జెక్టు జూనియర్ లెక్చరర్ (జేఎల్)గా నియామకమయ్యాడు. టీజీపీఎస్సీ నిర్వహించిన జేఎల్ పరీక్ష ఫలితాల్లో సంస్కృతం సబ్జెక్టు ఎస్టీ కేటగిరీలో రాష్ట్ర మొదటి ర్యాంక్ పొందాడు. ఈమేరకు బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదగా నియామక పత్రం అందుకున్నాడు.

స్వామివారికి ఇత్తడి ధోతి, ఖడ్గం బహూకరణ

ఇత్తడి ధోతి, ఖడ్గం అందిస్తున్న దాతలు

నర్సింహులపేట, మార్చి 13: మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామికి బ్రహోత్సవాల సందర్భంగా గురువారం స్థానికులు జినుగ శంకర్‌రెడ్డి – సుభద్ర, దంతాలపల్లి మండలం రేపోణికి చెందిన తాళ్ల సోమిరెడ్డి–సైదమ్మ దంపతులు ఇత్తడి ధోతి, ఖడ్గం గురువారం బహూకరించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఇనుప స్వాగతతోరణం ఏర్పాటు చేశారు. ఇందుకు సుమారు రూ.2.5వేలు ఖర్చు చేశారు.

కనీస వేతనం రూ.25వేలు చెల్లించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 13 : కర్మాగారాల్లో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనం రూ.25వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ రాముకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012 నుంచి నేటి వరకు రాజ్యాంగం కల్పించిన హక్కులపరంగా వేతనాలు పెంచడం లేదన్నారు. బడా పారిశ్రామిక కేంద్రాలకు లాభాలు వచ్చేలా పనిచేస్తున్నారని తెలిపారు. వేతనం అడిగే హక్కు, సంఘం పెట్టుకునే హక్కును ప్రభుత్వం కల్పించాలన్నారు. ఆకుల రాజు నాగన్న, రాజమౌళి, జనార్ధన్ పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాలు మెరుగు పరచాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 13 : ప్రాథమిక పాఠశాల విద్యార్థల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 3, 4, 5 తరగతుల విద్యార్థులకు చదవటం, రాయటం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు నేర్పించాలని అన్నారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అభ్యసన స్థాయి మెరుగుపరచాలని చెప్పారు. ఏఎంవో ఆజాద్, రవికుమార్, విజయ్, వెంకన్న పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు

డోర్నకల్, మార్చి 13: ఈనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు స్థానిక జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ఎంపికయ్యారు. వారిలో ప్రణవి, దీప్తి, నాగశృతి, స్వాతి, భవ్య, చందన, జోహన్న, గౌతమ్, సాత్విక్ ఉన్నారు. హెచ్ఎం బండి నరసింహరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు రవికుమార్ అభినందించారు.

అనారోగ్యంతో కూలీ మృతి

గార్ల, మార్చి 13: అనారోగ్యంతో కూలీ మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో గురువారం జరిగింది. ఎస్సై రియాజ్ పాషా తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రాకు చెందిన మాకే శ్రీనివాస్ డోర్నకల్ సమీపంలోని అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేసేందుకు వచ్చాడు. మద్యానికి బానిసై అనారోగ్యంతో అస్వస్థకు గురవడంతో డోర్నకల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు రిఫెర్ చేయగా 108 వాహనంలో గార్ల సీహెచ్‌సీకి తీసుకెళ్లగా, వైద్యులు పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుడి తమ్ముడు నాగభూషణం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నెల్లికుదురు: పరీక్ష సామగ్రి అందజేసిన డబ్ల్యూటీఎల్ఎం బాధ్యులు

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

నెల్లికుదురు/ పెద్దవంగర, మార్చి 13: విద్యార్థులకు పలు సంస్థల ప్రతినిధులు గురువారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి జడ్పీ హైస్కూల్‌లో విట్‌నెస్ ఆఫ్ ట్రూలైట్ మినిస్ట్రీస్ (డబ్ల్యూటీఎల్ఎం) ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్లు, స్కేళ్లు అందించారు. ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పిల్లి కుమారస్వామి, సరిత మాట్లాడారు. ప్రధానోపాధ్యాయురాలు ఎం స్వరూపరాణి పాల్గొన్నారు. పెద్దవంగర మండలం చిన్నవంగరలోని కేజీబీవీ పదో తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. జిల్లా సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ఎస్.నాగవాణి, ఎస్‌వో స్రవంతి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పద్మ, వాణి, శైలజ, ఉపాధ్యాయులు సంధ్యారాణి, కల్యాణి, సరిత, సైదమ్మ, సత్యవతి, జానకి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కమర్షియల్ స్పేస్‌లు అమ్మకం

★ హనుమకొండలో కిరాయిలు వచ్చు 1650, 2500, 6000 Sft. కమర్షియల్ స్పేస్‌లు తక్కువకు అమ్మకానికి కలవు. వెంటనే సంప్ర: సెల్: 9348199922.

NTW-332339

PLOT FOR SALE

★ జనగామ కలెక్టరేట్‌కు & కొత్త విమానాశ్రయం, Textile Parkకు అతి చేరువలో DTCP/ RERA approved Layoutతో గజం కేవలం 5,499/-కి పొందండి with all Developmenting. Contact: 7780324073.

NT-330714

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్

బాధిత కుటుంబానికి పరామర్శ

కురవి, మార్చి 13: మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజీ) శివారు పెద్ద తండాలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ మేనల్లుడు గుగులోత్ గోవింద్ మృతిచెందాడు. గురువారం దశదిన కర్మ ఉండగా ఆమె హాజరై గోవింద్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. జడ్పీ చైర్‌పర్సన్ మాజీ అంగోత్ బిందు, మాజీ సర్పంచ్‌లు గుగులోత్ వనజ శ్రీరామ్, బోడ శ్రీను, బీఆర్ఎస్ నాయకులు అంగోత్ శ్రీకాంత్‌నాయక్, మల్సూర్ పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లు తనిఖీ

మహబూబాబాద్ రూరల్, మార్చి 13: పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటళ్ల స్కానింగ్ సెంటర్లను గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మురళీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్, శారద నర్సింగ్ హోం సెంటర్లను పరిశీలించారు. రికార్డులను నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. ప్రైవేట్ హాస్పిటల్‌లో అందించే సేవలపై ధరల పట్టిక, వాడుక భాషలో అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని హాస్పిటల్స్‌పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రోగ్రాం ఆఫీసర్ సారంగం, ప్రసాద్, కేవీ రాజు పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

డోర్నకల్/ దంతాలపల్లి, మార్చి 13: ఇసుక అక్రమంగా వేర్వేరుగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. డోర్నకల్ మండలం రాముతండాకు చెందిన బానోత్ కోక్యా ట్రాక్టర్‌తో వెన్నారం వాగులో ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నారు. సీజ్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉమ తెలిపారు. దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల సమీపంలోని పాలేరువాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు. సూర్యపేట జిల్లా మద్దిరాల మండలం ముకుందాపురానికి చెందిన ఆలేటి మహిపాల్, కొరిపల్లి అశోక్‌పై కేసు నమోదు చేసిన్నట్లు ఎస్సై పీ రాజు తెలిపారు.

తొర్రూరులో హాస్పిటల్ వెంటనే నిర్మించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 13 : తొర్రూరు పట్టణంలో వంద పడకల హాస్పిటల్ నిర్మించాలని వామపక్ష పార్టీల నాయకులు బీ అజయ్‌సారథి, పాయం చంద్రన్న, కొత్తపల్లి రవి అన్నారు. గురువారం వారు అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పది పడకల హాస్పిటల్ మంజూరై ఏడాది గడుస్తున్నా నేటికీ నిర్మించడం లేదన్నారు. నిరుపేదలకు అందుబాటులో ఉండేలా హాస్పిటల్ నిర్మించాలన్నారు. తొర్రూరు పట్టణంలో ప్రధాన రహదారి చుట్టూ డ్రెయినేజీ సమస్య తీవ్రంగా ఉందని, అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణాలను వెంటనే చేపట్టాలని కోరారు. వీరన్న, రాజమౌళి, బోల్లం అశోక్, వెంకన్న, పైండ్ల యాకయ్య పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మాట్లాడుతున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్, మార్చి 13 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మున్సిపల్ మాజీ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్ట్రెచర్ నుంచి మార్చురీకి వెళ్తారనంటూ కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి అప్రజాస్వామిక వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారం చేపట్టిన సీఎం రేవంత్‌రెడ్డి సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. కానీ రేవంత్‌రెడ్డి అనవసరంగా కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ నిందించే పని పెట్టుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారని, సమస్యలను గాలికి వదిలేసి అనవసరమైన విషయాల గురించి మాట్లాడటం మానుకోవాలన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా వెంటనే పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తేళ్ల శ్రీను, లునావత్ అశోక్‌నాయక్, రంజిత్, నవీన్‌నాయక్, రామచంద్రు పాల్గొన్నారు.

టౌన్ ఎస్సై శివను సన్మానిస్తున్న ఎస్పీ

ఎస్సైకి ఎస్పీ సత్కారం

మహబూబాబాద్ రూరల్, మార్చి 13 : ఇటీవల గ్రూప్–2 ఫలితాల్లో టౌన్ ఎస్సై శివ రాష్ట్ర స్థాయిలో 25వ ర్యాంకు సాధించగా గురువారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇతర పోలీస్ అధికారుల్లో ప్రేరణ కలిగించారంటూ అభినందించారు. ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, టౌన్ సీఐ దేవేందర్, ఆర్ఐలు అనిల్, నాగేష్ పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఎస్సై

ఎస్పీకి బొకే అందజేస్తున్న ఎస్సై

డోర్నకల్, మార్చి 13: ఖమ్మంలో ఏఎస్సైగా పనిచేసి పదోన్నతిపై డోర్నకల్ ఎస్సై–3గా బాధ్యతలు తీసుకున్న నాగేశ్వరావు గురువారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

15 లీటర్ల గుడుంబా పట్టివేత

డోర్నకల్, మార్చి 13: బైక్‌పై తరలిస్తున్న గుడుంబాను పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఎస్సై ఉమ తెలిపిన వివరాల ప్రకారం.. రాము కుంట తండా శివారులో పెట్రోలింగ్ చేస్తుండగా, బైక్‌పై తేజావత్ రాంబాబు, సునీత దంపతులు అనుమానాస్పద స్థితిలో వెళ్తుండగా ఆపి తనిఖీ చేశారు. వారి వద్ద ఉన్న సంచిలో 15లీటర్ల గుడుంబా లభించగా స్వాధీనం చేసుకుని, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

'కేసీఆర్‌ను విమర్శించే స్థాయి రేవంత్‌రెడ్డి లేదు'

ధర్మారపు వేణు

దంతాలపల్లి, మార్చి 13: తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి ప్రాణ త్యాగానికి సిద్ధపడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహానేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించే స్థాయి సీఎం రేవంత్‌రెడ్డికి లేదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్మారాపు వేణు అన్నారు. కేసీఆర్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బంగారు తెలంగాణ దిశగా తీసుకెళ్లారని తెలిపారు. పరిపాలన చేతకాక పరిపాలన చేతులెత్తేసి శాపనార్థాలకు దిగడం తగదన్నారు. రాజకీయ విమర్శలు ఉండాలే తప్ప వ్యక్తిగత విమర్శలకు దిగితే ప్రజల్లో అప్రతిష్ట పాలవుతాని గుర్తు పెట్టుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి వెంటనే కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

దోమల బెడద నివారించాలి

పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామ యువకులు

దంతాలపల్లి, మార్చి 13: దోమల బెడద నివారించాలని స్థానిక పంచాయతీ కార్యదర్శి వెంకన్నకు గ్రామ యువకులు గురువారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీ, రెడ్డి, జంగాల వీధుల్లో పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో అపరిశుభ్రత ఏర్పడి దోమలు పెరిగి పిల్లలు, వృద్ధులు తీవ్ర జ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు. వెంటనే స్పందించి దోమల మందు పిచికారీ చేయాలని యువకులు అర్జున్, మహేశ్, వెంకన్న, ముత్తు కోరారు.

పాఠశాలల్లో హోలీ సంబురాలు

నమస్తే, నెట్‌వర్క్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం ముందస్తు హోలీ సంబురాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. తొర్రూరు ఎంపీపీఎస్‌లో హోలీ సంబరాల్లో ఇన్‌చార్జి హెచ్ఎం సీహెచ్ హైమావతి, ఉపాధ్యాయులు ఎ.విమలాదేవి, ఎం.రేణుక, ఎస్‌కే దుర్గాహుస్సేన్, డి.మౌనిక, ఎం.మమత, ఎం.పల్లవి పాల్గొన్నారు. డోర్నకల్ మండలం మల్లాయకుంట తండా ఎంపీపీఎస్‌లో హెచ్ఎం బాబు, ఉపాధ్యాయుడు అంగోత్ రమేశ్ విద్యార్థులతో కలిసి హోలీ సంబురాలు జరిపారు. ఉపాధ్యాయుడు అంగోత్ రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు. నెల్లికుదురు మండలంలోని పాఠశాలలో హోలీ సంబురాల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మరిపెడ ప్రభుత్వ పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం నందిగామ జనార్ధనాచారి, ఉపాధ్యాయులు శ్రీశైలం, నెహ్రూ, ప్రకాశ్, శౌరి, రమేశ్‌రెడ్డి, లెనిన్, సారయ్య, సురేష్, జహేదా, బాబురావు, అనిత రాజకుమారి, సుధ, మంజుశ్రీ పాల్గొన్నారు.


తొర్రూరు: హోలీ సంబురాల్లో టీచర్లు, విద్యార్థులు

గూడూరు: పాఠశాలలో హోలీ సంబురాలు